# జీవీఎంసీలో 15 మంది ఉద్యోగ విరమణ



## శేషజీవితాన్ని ఆనందంగా గడపాలి : అదనపు కమిషనర్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 28(ఆంధ్రప్రభ):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో ఎంతో బాధ్యతగా సుదీర్ఘకాలం ఉద్యోగ విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి ఒక్కరి ఉద్యోగి శేష జీవితం ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం ఆయన మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో వివిధ హోదాలలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ కాలంలో తన కుటుంబము కంటే అధిక కాలాన్ని సంస్థ కొరకు పని చేశారని పేర్కొన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న పర్యవేక్షకులు ఎన్.రాజ్యలక్ష్మి తో పాటు ఒక జూనియర్ అసిస్టెంట్, టాక్స్ కలెక్టర్, మజ్దూర్, ఫిట్టర్ హెల్పర్, డ్రైవర్, ఏడుగురు పి.హెచ్.వర్కర్లు, ఒక ఎమ్.టి.ఎస్, ఒక అవుట్ సోర్సింగ్ వాచ్ మేన్ మొత్తం 15 మంది ఉద్యోగ విరమణ పొందారని, వారందరి శేష జీవితాలు ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే నగర పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికుల కృషి ఎనలేనిదని, వారి వల్లనే నగరం పరిశుభ్రత చెందుతుందని తెలిపారు.అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ చేతుల మీదుగా ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ సుమారు రూ.1 కోటి 44 లక్షల 11 వేల 350 లు అందించి పూలమాలలతో సత్కరించి, నూతన వస్త్రాలు లను, జ్ఞాపికలను అందించి అభినందనలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జివిఎంసి అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసరు పద్మజ, సూపరింటెండెంట్ లు రియాజ్, సన్యాసిరావు, శ్రీనివాసరావు, జెమ్స్ యూనియన్ నాయకులు, జివిఎంసి ఉద్యోగులతో పాటు మాజీ ఉద్యోగులు, ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



భీమునిపట్నం, ఫిబ్రవరి 28 (ఆంధ్రప్రభ): నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు నాయకత్వంలో జి.వి.ఎం.సి 2వ వార్డు కార్పొరేటర్ -గాడు చిన్ని కుమారి లక్ష్మి నాయుడు- ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక ఫించన్లు తీసుకుంటున్న వారికి ఒక రోజు ముందుగానే రెండవ వార్డ్ టీడీపీ నాయకులు చెట్టి అశోక్ చక్రవర్తి- పింఛన్లు పంపిణీ చేశారు. అశోక్ మాట్లాడుతూ పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ కార్యక్రమంలో భాగంగా ఒక రోజు ముందే పింఛనుదారులకు పింఛను అందించడమైనదని చెప్పారు. లబ్ధిదారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫించన్లు ఒక రోజు ముందే ఇచ్చేలా అధికారులను ఆదేశించడం పట్ల లబ్ధిదారులు థాంక్యూ సీఎం అంటూ హర్షం వ్యక్తం చేశారు.

# లీ ఫార్మా ఆధ్వర్యంలో వైద్య శిబిరం

## ఎముకల దృఢత్వానికి నాణ్యమైన ఆహారం తీసుకోవాలి : ఫార్మా డైరెక్టర్ లీలారాణి



విశాఖపట్నం, ఫిబ్రవరి 28 (ఆంధ్రప్రభ):నేటి అధునిక ప్రపంచంలో ఆహారం తీసుకోవడంలో చాల మంది శ్రద్ధ వహించడం లేదని, మనిషి జీవన విధానంలో నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడంపై దృష్టి పెట్టాలని, తద్వారానే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. ఎముకలు, కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరంలీ ఫార్మా లిమిటెడ్, లీ హెల్త్ డొమైన్ సంయుక్తంగా విశాఖ పట్నం లోని గాజువాకలో ఉన్న భాస్కర్ విద్యానికేతన్ స్కూల్‌లో , శనివారం కౌమా రదశలో ఉన్న విద్యార్థుల కోసం ఉచిత ఎముకలు, కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ శిబిరంలో సుమారు 150 మంది విద్యార్థులు హాజరైయ్యా రు. వైద్యులు, పోషకాహార నిపుణులు విద్యార్థుల నివేదికలను పరిశీలించి, వారి ఆరోగ్యాన్ని మెరుగు పరుచు కోవడానికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు.


**పాస్‌పోర్టు పోయినది**

నేను అనగా కర్రి లక్ష్మణ్, తండ్రి కృష్ణ, చంద్రయ్యపేట గ్రామం, కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా స్థిరనివాసిని. నేను 22-02-26 తేదీన అనగా ఆదివారం ఒక ఇంటి నుండి మరొక ఇంటికి మారుతుండగా నా యొక్క పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు నెం. U2708226 కావున ఎవరికైనా దొరికినచో క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

**K.LAKSHMAN**
**Cont: 9640213971**


# అమేజాన్ బజార్‌లో రూ.299 కంటే తక్కువకే హోలీ ఉత్పత్తులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 28 (ఆంధ్రప్రభ):అతి తక్కువ ధరలకు ప్రతి భారతీయుడు హోలీ పండగను సులభంగా సంబరం చేయడానికి అమేజాన్ బజార్ నాణ్యత, సరసమైన ధరలు రెండిటినీ తెచ్చింది. అత్యంత తక్కువ ధరలకే కస్టమర్లు హోలీ పండగకు అవసరమైనవి, పండగ సమయంలో తప్పనిసరిగా ఉండవలసిన వస్తు వులను విస్తృత శ్రేణి నుండి కొనుగోలు చేయవచ్చు. రూ. 299 కంటే తక్కువ ధరలకే కస్టమర్లు హోలీ వస్తువులను పొందండి, అదనంగా క్యాష్ బాక్‌ను ఆనందించవచ్చు, , అన్ని ఆర్డర్స్‌పై ఉచిత డెలివరీ, మెగా డిస్కౌంట్లు పొందవచ్చని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

# రంజాన్‌లో శక్తివంతం కావటానికి మెరుగైన ఆహారం

విశాఖపట్నం, ఫిబ్రవరి 28 (ఆంధ్రప్రభ): పవిత్ర రంజాన్ మాసం ఆధ్యాత్మికత, మననం, సహజానికి సంబంధించిన సమయం. ముఖ్యంగా తల్లులు, కళాశాల విద్యార్థులు, నిపుణులు రోజువారీ బాధ్యతలను సమతుల్యం చేసుకుంటూనే, తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు 30 రోజుల పాటు ఉపవాసం ఉండటం శారీరకంగా శ్రమతో కూడుకున్నదిగా అనిపిస్తుంది. రోజంతా స్థిరమైన రీతిలో శక్తిని నిర్వహించడానికి కీలకమైంది మెరుగైన ఆహారం అని మ్యాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దర్ తెలిపారు.ఆలోచనాత్మకంగా ప్రణాళికచేయబడినసెహ్రీ, కాలిఫోర్నియా బాదం తీసుకోవాలన్నారు. బాదంలో విటమిన్ బి2, విటమిన్ ఇ, మెగ్నీషియం , భాస్వరం పుష్కలంగా ఉంటాయి.ఇవి ఆహారాల నుండి శక్తి విడుదలకు దోహదం చేస్తాయి. అవి చురుకుగా ఉండటానికి సహాయపడే ఆరోగ్యకరమైన శక్తి వనరును అందిస్తాయి. కాలిఫోర్నియా బాదంను సెహ్రీలో చేర్చడం, రాత్రిపూట నానబెట్టినా లేదా స్మూతీలలో కలిపినా, పొడిగించిన ఉపవాస సమయాల్లో స్థిరమైన శక్తి స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుందని చెప్పారు.


**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM**

Between: **O.S. 526/2023**

**CANARA BANK, SME Branch**, Sankaramatham Road, Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff

And

**Sri Penumutchu Madhu** ...Defendant

**SUMMONS**

To, **The Defendant:**
**Sri Penumutchu Madhu**, S/o. P. Bhima Rao, aged about 40 years, R/at D.No.49-54-3/8, Balayya Sastry Layout, Seethammadhara, Visakhapatnam.

Please take notice that the above-named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit, stands posted to **11-03-2026** for your appearance on that day **10:30 A.M.** you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
**K. NARASIMHA SAI**, Advocate
Ram Nagar, Visakhapatnam.



**IN THE HON'BLE COURT OF THE I ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM**

Between: **O.S. 681/2024**

**BANK OF BARODA, MVP Colony Branch**, Visakhapatnam, Rep. by its Power of Attorney Holder ...Plaintiff

And

**Smt. Jagupilla Uma Maheswari** ...Defendant

**SUMMONS**

To, **The Defendant:**
**Smt. Jagupilla Uma Maheswari**, W/o. J. Venkateswara Rao, aged 52 years, R/at D.No.65-4-370/1, New Nakkavanipalem, Malkapuram, Gajuwaka, Visakhapatnam-11.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount with subsequent interest and costs and other reliefs and the above suit stands posted to **16-03-2026** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **16-03-2026** at **10:30 A.M** in the above Court, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**Y.N. RAO**, Advocate
Visakhapatnam.



రి.క. నెం.407/2026/JA/తేది. 27.02.2026

తహాశీల్దార్ వారి కార్యాలయము
గోపాలపట్నం.

**పత్రికా ప్రకటన**

శ్రీ నిడదవోలు వెంకట శివరామరాజు తండ్రి లేటు రామచంద్ర రాజు, ఓల్డ్ ఇంటి నెం. 39-11-67, కొత్త ఇంటి నెం. 39-18-20/20, నరసింహ నగర్, మాధవధార గ్రామం, గోపాలపట్నం మండలం, విశాఖపట్నం-530007 వారు ఈ క్రింది పట్టికలో తెలిపిన స్థలమునకు "నిరభ్యంతర ధృవీకరణ పత్రం" (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వే నెం. | విస్తీర్ణము |
|---|---|---|
| మాధవధార<br>నరసింహ నగర్<br>ఇంటి నెం. 39-18-20/20 | 33/4D<br>(Apartment<br>G+4) | 25 చ.గ.లు |

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన వెలువడిన 15 దినములు లోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి మరియు శ్రీ తహాశీల్దార్, గోపాలపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

టు
శ్రీ నిడదవోలు వెంకట శివరామరాజు
తండ్రి లేటు రామచంద్ర రాజు,
ఓల్డ్ ఇంటి నెం. 39-11-67,
కొత్త ఇంటి నెం. 39-18-20/20, నరసింహ నగర్, మాధవధార గ్రామం, గోపాలపట్నం

తహాశీల్దార్
గోపాలపట్నం



**ఎస్ఎస్ఎఫ్ లిమిటెడ్**

సిఐఎన్: ఎల్05001ఎపి1968పిఎల్‌సి094913

నమోదిత కార్యాలయం : ఫ్లాట్ నెం.102, ఓపెల్స్ ది ఐకానిక్, డి నెం: 9-29-7/2, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003, ఆంధ్రప్రదేశ్ ఇండియా. ఫోన్ నెం: 0891-2564450,
వెబ్‌సైట్: https://www.ssflimited.com/, ఇ-మెయిల్: ssflimited@yahoo.co.in

**పోస్టల్ బ్యాలెట్ నోటీసు**

ఇ-ఓటింగ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహించుట కొరకు సమయానుకూలంగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన ఇతర సంబంధిత సర్క్యులర్లతో చదువుకొనే జనరల్ సర్క్యులర్ నెం.03/2025 తేది :సెప్టెంబర్ 22, 2025 ('ఎంసిఎ సర్క్యులర్లు') సమయానికి అమలులో ఉన్న వాటి కొరకు ఏవేని చట్టబద్ధ మార్పు(లు), క్లారిఫికేషన్లు (లు), ప్రత్యామ్నాయాలు లేదా తిరిగి చేయబడినవితో సహా కంపెనీలు (యాజమాన్యం మరియు పరిపాలన) రూల్స్ 2014 (రూల్స్), యొక్క రూల్ 20 మరియు 22, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా వారిచే జారీ చేయబడిన సాధారణ సమావేశాలపై సెక్రటేరియల్ ప్రమాణాలు -2, (ఎస్ఎస్-2) సెక్యూరిటీస్ మరియు ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 44 ("సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్ ")తో చదువుకొనే కంపెనీల చట్టం 2013 ("చట్టం") యొక్క సెక్షన్ 108 మరియు సెక్షన్ 110 యొక్క నిబంధనలు అనుసరించి కంపెనీ సభ్యులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా మాత్రమే పోస్టల్ బ్యాలెట్ నోటీసు తేది : 26 ఫిబ్రవరి 2026 ద్వారా దిగువ తెల్పిన ఐటెంల కొరకు తన సభ్యుల సమ్మతిని కంపెనీ వారు కోరుతున్నారు.

| ఐటెం నెం. | తీర్మాణం యొక్క వివరాలు | తీర్మాణం రకం |
|---|---|---|
| 1. | రూ.7 కోట్ల నుండి రూ.12 కోట్లకు అధీకృత వాటా మూలధనం పెంపు మరియు తదుపరి మెమోరాండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పు | సాధారణ తీర్మాణం |
| 2. | ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క మార్పు | ప్రత్యేక తీర్మాణం |

దీని కొరకు ఉద్దేశించి కంపెనీ వారు తన సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం కల్పించుట కొరకు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) వారితో ఒప్పందం కుదుర్చుకున్నారు.

సర్క్యులర్ల యొక్క ఆశ్యకతను అనుసరించి కంపెనీ వారు వారి ఇ-మెయిల్ చిరునామాలు నమోదు కాబడిన తన సభ్యులకు ఇ-మెయిల్ ద్వారా మరియు ఇ-మెయిల్ ఐడి నమోదు కాబడని సభ్యులకు పోస్టుద్వారా మరియు కంపెనీ లేదా డిపాజిటరీ / డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో మాత్రమే చిరునామా కలిగిన వారికి పోస్టల్ బ్యాలెట్ నోటీసు పంపును మరియు సభ్యుల యొక్క సమ్మతి / అసమ్మతి యొక్క సమాచారం రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా నిర్వహించబడును. తదనుగుణంగా ఇ-మెయిల్‌నకు అదనంగా పోస్టల్ బ్యాలెట్ నోటీసు 20 ఫిబ్రవరి 2026 కటాఫ్ తేదీ నాటికి కంపెనీ వారితో మెయిల్ ఐడిలు నమోదు కాబడని సభ్యులకు భౌతిక రూపంలో కూడా పంపును. అయితే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా మాత్రమే ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నందున ఎటువంటి పోస్టల్ బ్యాలెట్ ఫారం లేదా ప్రీ పెయిడ్ స్వెల్ఫ్ అడ్రస్డ్ బిజినెస్ రిప్లై కవర్ పంపబడదు. కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 102 (1) మరియు సెక్యూరిటీస్ మరియు ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ ఆవశ్యతకలు) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 17 (11), సదరు తీర్మాణానికి సంబంధించి తీర్మాణము కొరకు మెటీరియల్ ఫ్యాక్ట్స్ మరియు కారణాలను కూడా అనుబంధముగా ఇవ్వబడును. వివరణాత్మక నివేదికతో పాటు ప్రతిపాదిత తీర్మాణమును అనుసరించి మిమ్ములను కోరునది ఏమనగా కంపెనీ వారిచే ఏర్పాటు చేయబడిన రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం ద్వారా పోస్టల్ బ్యాలెట్ ద్వారా మీ సమ్మతి లేదా అసమ్మతి ప్రకారం ఉంటుంది.

12 ఫిబ్రవరి 2026న జరిగిన తన సమావేశం వద్ద డైరెక్టర్ల బోర్డు సజావుగా మరియు పారదర్శక విధానంలో ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహించుట కొరకు పరిశీలకునిగా మెస్సర్స్ ఎ.కె.జైన్ & అసోసియేట్స్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీలు ప్రాతినిధ్యం వహించిన దీని భాగస్వాములు శ్రీ బాలు శ్రీధర్/శ్రీ అనీల్ కుమార్ జైన్‌లను నియమించినది.

సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా మాత్రమే వారి సమ్మతి లేదా అసమ్మతి తెలియజేయవలెను. కంపెనీ వారు తన సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం ఏర్పాటు చేయుట సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) వారితో ఒప్పందం కుదుర్చుకున్నది. ఇ-ఓటింగ్ కొరకు పూర్తి ప్రక్రియ పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొనబడినది.

రిమోట్ ఇ-ఓటింగ్ ఆదివారం మార్చి 01, 2026న ఉదయం 9.00గంటలు ఐఎస్‌టిలకు ప్రారంభమగును మరియు సోమవారం మార్చి 30, 2026న సాయంత్రం 5.00గంటలు ఐఎస్‌టిలకు ముగుస్తుందని గమనించవలసినదిగా సభ్యులను కోరడమైనది. సోమవారం మార్చి 30, 2026న సాయంత్రం 5.00గంటలు ఐఎస్‌టి తరువాత వెంటనే సిడిఎస్ఎల్ వారిచే రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం నిలిపి వేయబడును. ఆ తరువాత ఓటింగ్ కొరకు సిడిఎస్ఎల్ వారిచే ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడును మరియు సదరు తేదీ మరియు సమయం తరువాత ఓటింగ్ అనుమతించబడదు. తీర్మాణంపై ఒకసారి సభ్యులు ఓటు వేసిన పిమ్మట తదుపరి దానిని మార్చుకొనుటకు అనుమతించబడదు.

పైన తెల్పిన సదరు ఎంసిఎ సర్క్యులర్లను అనుసరించి పోస్టల్ బ్యాలెట్ ఫారాలతో పాటు పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క భౌతిక ప్రతులు సభ్యులకు పంపబడవు. సభ్యుల యొక్క ఓటింగ్ హక్కులు కటాఫ్ తేది అనగా 20 ఫిబ్రవరి 2026 నాటికి వారిచే కలిగి ఉన్న కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం యొక్క అతని / ఆమె / తన వాటాలకు దామాషాలో లెక్కించబడును.

సదరు తేదీనాటికి సభ్యులు కాని ఏ వ్యక్తి అయిన ఈ నోటీసును సమాచారం కొరకు మాత్రమే ఉద్దేశించి పరిగణించగలరు.

పోస్టల్ బ్యాలెట్ యొక్క నోటీసు యొక్క ప్రతి కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://www.ssflimited.com/investor-relations/announcements/postal-ballot/ మరియు వరుసగా మెట్రోపాలిటన్ స్టాక్ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్ https://www.evotingindia.com/ లో అందుబాటులో కలదు. సభ్యులు పోస్టల్ బ్యాలెట్ నోటీసు స్వీకరించని వారు పైన పేర్కొన్న వెబ్‌సైట్ల నుండి డౌన్‌లోడ్ చేసుకొనగలరు.

ఇ-ఓటింగ్ విధానం నుండి ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవేని విచారణలు లేదా సమస్యలు మీకు ఉన్న తరచుగా అడుగు ప్రశ్నలు ("ఎఫ్ఎక్యూలు") మరియు హెల్ప్ సెక్షన్ క్రింద www.evotingindia.com వద్ద అందుబాటులోగల ఇ-ఓటింగ్ మాన్యువల్ మీరు పరిశీలించగలరు లేదా helpdesk.evoting@cdslindia.com నకు ఇ-మెయిల్ పంపగలరు. లేదా టోల్ ఫ్రీ నెం. 1800 21 09911 వద్ద సంప్రదించగలరు.

ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ కొరకు సదుపాయానికి సంబంధించి అన్ని వివాదాలను శ్రీ రాకేష్ దల్వీ, సీనియర్ మేనేజర్ (సిడిఎస్ఎల్), సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఎ వింగ్, 25వ అంతస్తు, మార్తాన్ ఫ్యూచరెక్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్.ఎం. జోషి మార్గ్, లోయర్ పరేల్ (ఈస్ట్), ముంబాయి -400 013 వారికి తెలుపగలరు లేదా helpdesk.evoting@cdslindia.com నకు ఇ-మెయిల్ పంపగలరు. లేదా 022-23058542/43లో కాల్ చేయగలరు.

ఇ-ఓటింగ్ పరిశీలన పూర్తి అయిన పిమ్మట వ్రాతపూర్వకంగా అతనిచే అధికారం ఇవ్వబడిన ఛైర్మన్ లేదా ఏ వ్యక్తి అయినా నివేదిక పరిశీలకులు సమర్పిస్తారు మరియు ఫలితాలు బుధవారం 01 ఏప్రిల్ 2026న లేదా అంతకన్నా ముందు ప్రకటించబడును. పోస్టల్ బ్యాలెట్ ద్వారా అవసరమైన మెజార్టీ ద్వారా ఒకవేళ తీర్మాణం ఆమోదించబడితే ఇ-ఓటింగ్ కొరకు నిర్దేశించిన చివరి తేది అనగా సోమవారం 30 మార్చి 2026న ఆమోదించినట్లుగా భావించబడును. పరిశీలకుని యొక్క నివేదికతో పాటు ఫలితాలు స్టాక్స్ ఎక్ఛేంజ్ సిడిఎస్ఎల్ వారికి కూడా సమాచారం ఇవ్వబడును మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (పైన పేర్కొన్న విధముగా)లో కూడా ప్రదర్శించబడును.

బోర్డు ఉత్తర్వు మేరకు
ఎస్ఎస్ఎఫ్ లిమిటెడ్ కొరకు
సం/- పద్మనాభం వట్టికూటి
మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్ : 01246827

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 26-02-2026